# నఫిల్ ఉపవాసాలు మరియు నిషిద్ధ ఉపవాసాలు

# ١ - بَابُ صَوْمِ التَّطَوُّعِ، وَمَا نُهِيَ عَنْ صَوْمِهِ

552. హజ్రత్ అబూ ఖతాదా (రజి) అన్సారీ కథనం : అరఫా దినాన (జిల్ హజ్జ్) ఉపవాసం ఉండటం గురించి దైవప్రవక్త (సఅసం)ను ప్రశ్నించగా, "ఇది గడచిన సంవత్సరం పాపాలనూ, వచ్చే సంవత్సరపు పాపాలనూ ప్రక్షాళనం చేస్తుంది" అని ఆయన (స) అన్నారు. ఆషూరా దినపు (ముహర్రం) ఉపవాసం గురించి ఆయన్ని (స) అడగ్గా, "ఇది గడచిన సంవత్సరపు పాపాలను దూరం చేసివేస్తుంది" అని సెలవిచ్చారు. సోమ వారంనాటి ఉపవాసం గురించి ఆయన్ని ప్రశ్నించగా, "ఆ రోజునే నేను పుట్టాను. ఆ రోజునే నాకు దైవదౌత్యం లభించింది. ఆ రోజునే నాపై ఖుర్ఆన్ అవతరింప జేయబడింది"అని తెలిపారు. (ముస్లిం)

(٥٥٢) عَنْ أَبِي قَتَادَةَ الْأَنْصَارِيِّ رَضِيَ اللَّهُ تَعَالَى عَنْهُ، أَنَّ رَسُولَ اللهِ ﷺ سُئِلَ عَنْ صَوْمِ يَوْمِ عَرَفَةَ، قَالَ: «يُكَفِّرُ السَّنَةَ الْمَاضِيَةَ وَالْبَاقِيَةَ»، وَسُئِلَ عَنْ صَوْمِ يَوْمِ عَاشُورَاءَ فَقَالَ: «يُكَفِّرُ السَّنَةَ الْمَاضِيَةَ»، وَسُئِلَ عَنْ صَوْمِ يَوْمِ الاثْنَيْنِ، فَقَالَ:«ذٰلِكَ يَوْمٌ وُلِدتُ فِيهِ، وَبُعِثْتُ فِيهِ، وَأُنْزِلَ عَلَيَّ فِيهِ». رَوَاهُ مُسْلِمٌ.

553. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారీ (రజి) తెలిపారు - "ఎవరయినా రమజాన్ ఉపవాసాలు

(٥٥٣) وَعَنْ أَبِي أَيُّوبَ الْأَنْصَارِيِّ رَضِيَ اللَّهُ تَعَالَى عَنْهُ، أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ:

«مَنْ صَامَ رَمَضَانَ، ثُمَّ أَتْبَعَهُ سِتًّا مِنْ شَوَّال، كَانَ كَصِيَامِ الدَّهْرِ». رَوَاهُ مُسْلِمٌ.

పాటించి, ఆ తరువాత షవ్వాల్ (నెల)లో కూడా 6 ఉపవాసాలు పాటిస్తే, ఈ ఆచరణ ఒక సంవత్సరకాలం (రోజావ్రతం బూనటం)లాంటిది." (ముస్లిం)

(٥٥٤) وَعَنْ أَبِي سَعِيْدٍ الْخُدْرِيِّ رَضِيَ اللَّهُ تَعَالَى عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَا مِنْ عَبْدٍ يَصُومُ يَوْماً فِي سَبِيلِ اللهِ إِلاَّ بَاعَدَ اللَّهُ بِذَلِكَ الْيَوْمِ عَنْ وَجْهِهِ النَّارَ سَبْعِينَ خَرِيفاً». مُتَّفَقٌ عَلَيْهِ، وَاللَّفْظُ لِمُسْلِمٍ.

554. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారని హజ్రత్ అబూ సయీద్ ఖుదరీ (రజి) వివరించారు - "ఏ వ్యక్తయినా అల్లాహ్ మార్గంలో ఒక రోజు ఉపవాసం పాటిస్తే, అల్లాహ్ అతని ముఖాన్ని డెబ్భయి సంవత్సరాలపాటు నరకాగ్నికి దూరంగా ఉంచకపోవటం అన్నది అసంభవం." (బుఖారీ, ముస్లిం- ఈ వాక్యాలు ముస్లింలోనివి)

(٥٥٥) وَعَنْ عَائِشَةَ رَضِيَ اللَّهُ تَعَالَى عَنْهَا قَالَتْ: كَانَ رَسُولُ اللهِ ﷺ يَصُومُ حَتَّى نَقُوْلَ لاَ يُفْطِرُ، وَيُفْطِرُ حَتَّى نَقُولَ لاَ يَصُومُ، وَمَا رَأَيْتُ رَسُولَ اللهِ اسْتَكْمَلَ صِيَامَ شَهْرٍ قَطُّ إِلاَّ رَمَضَانَ، وَمَا رَأَيْتُهُ فِي شَهْرٍ أَكْثَرَ مِنْهُ صِيَاماً فِيْ شَعْبَانَ. مُتَّفَقٌ عَلَيْهِ، واللَّفْظُ لِمُسْلِمٍ.

555. హజ్రత్ ఆయిషా (ర.అన్హా) వివరించారు : దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఉపవాసాలు పాటిస్తూనే ఉండేవారు. ఆయన (స) తీరును గమనించి, "ఇక తమరు (స) ఉపవాసాలను బహుశా విరమించరు!" అని మేము అనేవాళ్లం. అలాగే ఆయన (స) ఉపవాసాలను అనేక రోజులపాటు విడనాడేవారు. "బహుశా ఇంక మీరు ఉపవాసాలు ఉండరు" అని మేము అభిప్రాయపడేవారము. ఒక్క రమజాన్ మాసంలో తప్ప మరే మాసంలో కూడా ఆయన (స) పూర్తిగా ఉపవాసాలుండటం నేను చూడలేదు. షాబాన్ నెలకన్నా ఎక్కువగా మరే నెలలో కూడా ఆయన (స) ఉపవాసాలు (నఫిల్ ఉపవాసాలు) ఉండటం కూడా నేను గమనించలేదు." (బుఖారీ, ముస్లిం - ఈ వాక్యాలు మాత్రం 'ముస్లిం'లోనివి)

## సారాంశం

దైవప్రవక్త (సఅసం) ఇంచుమించు ప్రతి నెలలో నఫిల్ ఉపవాసాలు ఉండేవారని ఈ హదీసు ద్వారా తేటతెల్లమవుతుంది. ఒక్కోసారి అనేక ఉపవాసాలు నిరంతరం పాటించారు. ఒక్కోసారి అనివార్య కారణాల దృష్ట్యా అనేక రోజుల పాటు ఉపవాస దీక్షకు పూనుకునేవారు కాదు. ఇక రమజాన్ నెల రమజాన్ నెలే. అందులో ఉపవాసాలను విడనాడే ప్రసక్తే ఉండదు. ఇతర మాసాల విషయానికివస్తే షాబాన్ నెలలో మాత్రం ఆయన చాలా రోజులు ఉపవాసం ఉండేవారు.

(٥٥٦) وَعَنْ أَبِي ذَرٍّ رَضِيَ اللّٰهُ تَعَالَى عَنْهُ قَالَ: أَمَرَنَا رَسُولُ اللّٰهِ ﷺ أَن نَصُومَ مِنَ الشَّهْرِ ثَلَاثَةَ أَيَّامٍ، ثَلَاثَ عَشْرَةَ، وَأَرْبَعَ عَشْرَةَ، وَخَمْسَ عَشْرَةَ. رَوَاهُ النَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ، وَصَحَّحَهُ ابْنُ حِبَّانَ.

556. హజ్రత్ అబూజర్ (రజి) కథనం : "దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) మాకు ప్రతి నెలా మూడు రోజులు - అంటే పదమూడు, పధ్నాలుగు, పది హేనవ తేదీలలో - ఉపవాసాలుండమని ఆదేశించారు." (నసాయి, తిర్మిజీ దీనిని ఉల్లేఖించారు - ఇబ్నె హిబ్బాన్ దీనిని 'సహీహ్'గా ధృవీకరించారు)

(٥٥٧) وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ تَعَالَى عَنْهُ، أَنَّ رَسُولَ اللّٰهِ ﷺ قَالَ: «**لَا يَحِلُّ لِلْمَرْأَةِ أَنْ تَصُومَ، وَزَوْجُهَا شَاهِدٌ، إِلَّا بِإِذْنِهِ**». مُتَّفَقٌ عَلَيْهِ، وَاللَّفْظُ لِلْبُخَارِيِّ، زَادَ أَبُو دَاوُدَ: «**غَيْرَ رَمَضَانَ**».

557. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ అబూ హురైర (రజి) చెప్పారు - "తన భర్త ఇంట్లో ఉండగా అతని అనుమతి లేకుండా ఉపవాస వ్రతం పాటించటం ఏ ఇల్లాలికీ ధర్మసమ్మతం కాదు. ఆ మేరకు భర్త ఆమెకు అనుమతి ఇస్తే ఫరవాలేదు." (బుఖారీ, ముస్లిం- ఈ వాక్యాలు మాత్రం బుఖారీలోనివి). "ఒక్క రమజాన్ తప్ప" అనే వాక్యం అబూదావూద్‌లో అదనంగా ఉంది.

## సారాంశం

భర్త హక్కులు భార్యపాలిట నఫిల్ ఉపవాసాల కన్నా ముఖ్యమైనవన్న దానికి ఈ హదీసు ప్రబల తార్కాణం. భర్త అనుమతి పొందకుండా భార్య నఫిల్ ఉపవాసాలుండటం హరామ్ (నిషిద్ధం). అయితే ఫర్జ్ రోజాలు దీని పరిధిలోకి రావు. ఫర్జ్ రోజాలు ఎట్టి పరిస్థితిలోనూ పాటించ వలసిందే. వాటికోసం భర్తను అడగవలసిన అవసరం లేదు.

558. హజ్రత్ అబూ సయీద్ (రజి) కథనం : "దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) రెండు ప్రత్యేక దినాలలో ఉపవాసముండటాన్ని నిషేధించారు. ఒకటి: ఈదుల్ ఫిత్ర్, రెండు : ఈదుల్ అజ్హా."
(బుఖారీ, ముస్లిం)

(٥٥٨) وَعَنْ أَبِي سَعِيْدِ الْخُدْرِيِّ رَضِيَ اللّٰهُ تَعَالَى عَنْهُ، أَنَّ رَسُولَ اللّٰهِ ﷺ نَهَى عَنْ صِيَامِ يَوْمَيْنِ: يَوْمِ الْفِطْرِ، وَيَوْمِ النَّحْرِ. مُتَّفَقٌ عَلَيْهِ.

559. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ నుబైష హుజ్లీ (రజి) తెలిపారు : "తష్రీఖ్ దినాలు తినే, త్రాగే, దైవనామస్మరణ చేసే దినాలు." (ముస్లిం)

(٥٥٩) وَعَنْ نُبَيْشَةَ الْهُذَلِيِّ رَضِيَ اللّٰهُ تَعَالَى عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللّٰهِ ﷺ: «أَيَّامُ التَّشْرِيقِ أَيَّامُ أَكْلٍ وَشُرْبٍ وَذِكْرِ اللّٰهِ عَزَّ وَجَلَّ». رَوَاهُ مُسْلِمٌ.

**సారాంశం**

'తష్రీఖ్ దినాలు' అంటే బక్రీద్ పండుగ తరువాత నిరంతరం మూడు రోజులు అని భావం. ఈ దినాలలో ఉపవాసం ఉండటం నిషిద్ధం.

**హదీసు ఉల్లేఖకులు**

నుబైష (రజి). ప్రముఖ సహాబీ. ఈయన చేత 11 హదీసులు ఉల్లేఖించబడ్డాయి. బస్రాలో స్థిరపడ్డారు. మనసున్న మనిషిగా పేరు పొందారు.

560. హజ్రత్ ఆయిషా (ర.అన్హా), హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) తెలిపారు : "ఖుర్బానీ పశువు లభించని వ్యక్తికి తప్ప-తష్రీఖ్ దినాలలో ఉపవాసం ఉండే అనుమతి ఇవ్వబడలేదు."
(బుఖారీ)

(٥٦٠) وَعَنْ عَائِشَةَ وَابْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ تَعَالَى عَنْهُمْ قَالاَ: لَمْ يُرَخَّصْ فِي أَيَّامِ التَّشْرِيْقِ أَن يُصَمْنَ إِلاَّ لِمَنْ لَمْ يَجِدِ الْهَدْيَ. رَوَاهُ الْبُخَارِيُّ.

**సారాంశం**

తష్రీఖ్ దినాలలో ఉపవాసం ఉందరాదని చెప్పే హదీసులు అసంఖ్యాకంగా ఉన్నాయి. దీని గురించి పండితులలో భిన్నాభిప్రాయం వ్యక్తమయింది. కొంతమంది విద్వాంసులు ఈ దినాలలో ఉపవాసం ఉండటాన్ని అవాంఛనీయం(మక్రూహ్)గా ఖరారు చేశారు. ఇమామ్ షాఫయి, ఇమామ్ అబూ హనీఫాల దృక్పథం కూడా ఇదే.

561. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ అబూ హురైర (రజి) తెలిపారు: "కేవలం శుక్రవారం రాత్రిని జాగారం కొరకు ప్రత్యేకిం

(٥٦١) وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ تَعَالَى عَنْهُ، عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «لاَ تَخُصُّوا

لَيْلَةَ الْجُمُعَةِ بِقِيَامٍ، مِنْ بَيْنِ اللَّيَالِي، وَلاَ تَخُصُّوا يَوْمَ الْجُمُعَةِ بِصِيَامٍ، مِنْ بَيْنِ الأَيَّامِ، إِلاَّ أَنْ يَكُونَ فِي صَوْمٍ يَصُومُهُ أَحَدُكُمْ». رَوَاهُ مُسْلِمٌ.

చుకోకండి. అలాగే కేవలం శుక్రవారం పగలును ఉపవాసం కోసం ప్రత్యేకించుకోకండి. ఉపవాసం ఉండవలసిన రోజు - కాకతాళీయంగా-శుక్రవారంనాడై ఉంటే అది వేరే విషయం.'' (ముస్లిం)

(٥٦٢) وَعَنْهُ أَيْضاً قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لاَ يَصُومَنَّ أَحَدُكُمْ يَوْمَ الْجُمُعَةِ، إِلاَّ أَنْ يَصُومَ يَوْماً قَبْلَهُ، أَوْ يَوْماً بَعْدَهُ». مُتَّفَقٌ عَلَيْهِ.

562. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ అబూ హురైర (రజి) ఉల్లేఖించారు: ''మీలో ఎవరూ శుక్రవారం నాడు ఉపవాసం ఉండకండి - దానికి ఒక రోజు ముందు లేక ఒకరోజు తరువాత ఉపవాస వ్రతానికి పూనుకుంటే తప్ప.'' (బుఖారీ, ముస్లిం)

(٥٦٣) وَعَنْهُ أَيْضاً أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِذَا انْتَصَفَ شَعْبَانُ فَلاَ تَصُومُوا». رَوَاهُ الْخَمْسَةُ، وَاسْتَنْكَرَهُ أَحْمَدُ.

563. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ అబూ హురైర (రజి) ఉల్లేఖించారు: ''సగం షాబాన్ తరువాత ఉపవాసాలుండకండి.'' (దీనిని ఐదుగురు ఉల్లేఖించారు - ఇమామ్ అహ్మద్ (రహ్మ.లై) దీనిని 'మున్కర్'గా భావించారు)

## సారాంశం

రమజాన్‌లోని ఉపవాసాలు విధిగా నిర్ణయించబడిన సంగతి అందరికీ విదితమే. రమజాన్ నెలలో పాటించబోయే నిరంతర ఉపవాసాల కోసం మనిషి శారీరకంగా, మానసికంగా సంసిద్ధం కావాలి. దానికోసం శక్తిని కూడగట్టుకోవాలి. షాబాన్ నెలలో ఎక్కువగా నఫిల్ ఉపవాసాలు పాటిస్తే మనిషి బలహీనుడైపోవచ్చు. ఈ బలహీనత రమజాన్ నెలలో పాటించబోయే ఫర్జ్ ఉపవాసాలకు అవరోధంగా పరిణమించవచ్చు. అందుకే దైవప్రవక్త (స) తన సహచరులకు ఈ విధంగా తాకీదు చేశారు. ఇది ఒక తాకీదు మాత్రమే. ఒకవేళ షాబాన్ నెల చివర్లో ఎవరయినా నఫిల్ ఉపవాసం పాటిస్తే అది నిషిద్ధం మాత్రం కాబోదు.

(٥٦٤) وَعَنِ الصَّمَّاءِ بِنْتِ بُسْرٍ رَضِيَ اللَّهُ تَعَالَى عَنْهَا، أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لاَ تَصُومُوا يَوْمَ السَّبْتِ إِلاَّ فِيمَا افْتُرِضَ عَلَيْكُمْ، فَإِنْ لَمْ يَجِدْ أَحَدُكُمْ إِلاَّ لِحَاءَ عِنَبٍ، أَوْ عُودَ شَجَرَةٍ، فَلْيَمْضُغْهَا». رَوَاهُ الْخَمْسَةُ، وَرِجَالُهُ ثِقَاتٌ، إِلاَّ أَنَّهُ مُضْطَرِبٌ، وَقَدْ أَنْكَرَهُ مَالِكٌ، وَقَالَ أَبُو دَاوُدَ: هُوَ مَنْسُوخٌ.

564. హజ్రత్ సమ్మా బిన్తె బుస్ర్ (ర.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారు- "శనివారంనాడు ఉపవాసం ఉండకండి- ఆ రోజు ఉపవాసం మీపై విధిగా (ఫర్జ్‌గా) చేయబడివుంటే తప్ప. కనుక మీలో ఎవరయినాసరే (ఆ రోజు) ద్రాక్ష తొక్క, ఏదైనా వృక్షపు బెరడు దొరికినా దాన్ని తినండి." (దీనిని ఐదుగురు ఉల్లేఖించారు. హదీసును అందజేసినవారు నమ్మకస్థులే గాని ఇందులో కొంత సందిగ్ధం ఉంది. ఇమామ్ మాలిక్ దీనిని తిరస్కరించారు. ఈ హదీసు రద్దుపరచబడిందని. అబూదావూద్ వ్యాఖ్యానించారు)

## హదీసు ఉల్లేఖకులు

సమ్మా బిన్తె బుస్ర్ (ర.అన్హా). వేరొక ఉల్లేఖనం ప్రకారం ఈమె పేరు బుహైమా బిన్తె బుస్ర్ అని కూడా తెలుస్తోంది. సహాబియాగా పరిగణించబడ్డారు. ఈమె అబ్దుల్లాహ్ బిన్ బుస్ర్‌కు తోబుట్టువు అనీ, అత్తగారనీ భిన్నాభిప్రాయాలున్నాయి.

(٥٦٥) وَعَنْ أُمِّ سَلَمَةَ رَضِيَ اللَّهُ تَعَالَى عَنْهَا، أَنَّ رَسُولَ اللهِ ﷺ أَكْثَرَ مَا كَانَ يَصُومُ مِنَ الأَيَّامِ، يَوْمُ السَّبْتِ، وَيَوْمُ الأَحَدِ، وَكَانَ يَقُولُ: «إِنَّهُمَا يَوْمَا عِيدٍ لِلْمُشْرِكِينَ، وَأَنَا أُرِيدُ أَنْ أُخَالِفَهُمْ». أَخْرَجَهُ النَّسَائِيُّ، وَصَحَّحَهُ ابْنُ خُزَيْمَةَ، وَهٰذَا لَفْظُهُ.

565. హజ్రత్ ఉమ్మె సలమా (ర.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) శనివారం, ఆదివారం చాలా సార్లు ఉపవాసం పాటించేవారు. "ఈ రెండు రోజులూ ముష్రికుల పండుగ రోజులు. నేను వీటిని వ్యతిరేకించదలుస్తున్నాను" అని ఆయన (స) అంటూ ఉండేవారు. (దీనిని ఇమామ్ నసాయి (రహ్మ.లై) ఉల్లేఖించారు. ఇమామ్ ఇబ్నె ఖుజైమ (రహ్మ.లై) ఈ హదీసును ప్రామాణికంగా నిర్ధారించారు. హదీసు వాక్యాలు మాత్రం ఇబ్నె ఖుజైమావి)

**సారాంశం**

ఇంతకు ముందు వచ్చిన హదీసులో దైవప్రవక్త (స) శనివారం నాడు ఉపవాసం పాటించడాన్ని వారించినట్టుంది. కాని ఆ ఉల్లేఖనం రద్దుపరచబడింది. హజ్రత్ ఉమ్మె సలమా (ర.అన్హా) గారి పై హదీసు ప్రకారం ఈ హదీసు రద్దయిపోయింది. యూదులు శనివారాన్ని, క్రైస్తవులు ఆదివారాన్ని పర్వదినంగా భావించేవారు. అందుచేత ఆయన ఈ రెండు దినాలలో ఉపవాసాలు పాటించి అవి పండుగ రోజులుగానీ, పవిత్ర రోజులుగానీ కావని స్పష్టం చేశారు.

(٥٦٦) وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللَّهُ تَعَالَى عَنْهُ، أَنَّ النَّبِيَّ ﷺ نَهَى عَنْ صَوْمِ يَوْمِ عَرَفَةَ بِعَرَفَةَ. رَوَاهُ الْخَمْسَةُ غَيْرَ التِّرْمِذِيِّ، وَصَحَّحَهُ ابْنُ خُزَيْمَةَ وَالْحَاكِمُ، وَاسْتَنْكَرَهُ الْعُقَيْلِيُّ.

566. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం : దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) అరఫాత్ మైదానంలో, అరఫా దినాన ఉపవాసం ఉండటాన్ని వారించారు. ('ఐదుగురి'లో తిర్మిజీ తప్ప మిగిలినవారు దీనిని ఉల్లేఖించారు - ఇమామ్ ఇబ్నె ఖుజైమ, ఇమామ్ హాకిమ్ దీనిని ప్రామాణికంగా ఖరారు చేశారు. ఇమామ్ ఉఖైలీ దీనిని ఆమోదించలేదు)

**సారాంశం**

అరఫాత్ మైదానంలో హజ్ యాత్రీకులు అరఫా ఉపవాసం పాటించటం నిషిద్ధం (హరామ్) అన్నదానికి ఈ హదీసు ప్రబల నిదర్శనం. ఇమామ్ యహ్యా బిన్ సయీద్ అన్సారీ కూడా దీన్ని సమర్థించారు. సునన్ నసాయి, తిర్మిజీలలో "అరఫా దినం మా పండుగ దినం" అన్న హజ్రత్ ఉఖబా బిన్ ఆమిర్ (రజి) హదీసు కూడా దీన్ని సమర్థిస్తోంది. అంటే అరఫాత్‌లో ఉండేవారి కొరకు ఆ రోజు పండుగ రోజు. అందువల్ల వారు ఆ రోజున ఉపవాసం పాటించటం సమ్మతం కాదు. అయితే అధిక సంఖ్యాక పండితులు ఆ రోజు ఉపవాసం ఉండకపోవటం 'ముస్తహబ్' (అభిలషణీయం) అని మాత్రం అభిప్రాయపడ్డారు. దైవప్రవక్త (సఅసం) సయితం అంతిమ హజ్ యాత్ర సందర్భంగా అరఫా దినాన ఉపవాసం ఉండలేదు.

(٥٦٧) وَعَنْ عَبْدِ اللَّهِ بْنِ عُمَرَ رَضِيَ اللَّهُ تَعَالَى عَنْهُمَا قَالَ: قَالَ رَسُولُ اللَّهِ ﷺ: «**لَا صَامَ مَنْ صَامَ الْأَبَدَ**». مُتَّفَقٌ عَلَيْهِ، وَلِمُسْلِمٍ عَنْ أَبِي قَتَادَةَ بِلَفْظِ: «**لَا صَامَ وَلَا أَفْطَرَ**».

567. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) తెలిపారు: "ఎల్లప్పుడూ ఉపవాసం ఉండేవాడు (అసలు) ఉపవాసమే ఉండలేదు." (బుఖారీ, ముస్లిం) ముస్లింలో అబూ ఖతాద (రజి) ఉల్లేఖనంలో ఇలా ఉంది: "ఉపవాసమూ ఉండలేదు, ఇఫ్తార్ కూడా చేయలేదు."